



నేటి ఉదయం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : విజయనగరం | బుధవారం 04-11-2026 | చీఫ్ ఎడిటర్ : కె వి ఎల్ ఎస్ బాలసుబ్రహ్మణ్యం | సంపుటి : 1 | సంచిక : 104 | పేజీలు : 4 | వెల : 2.00

మూడేళ్లైన అమలు కాని హామీలు : ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ



ఉదయం ప్రతినిధి – చీపురుపల్లి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లైన ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదని మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. స్థానిక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో ముదురోడ్ల కూడలి వద్ద మంగళవారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, దుర్మార్గాలు దోపిడీ పోవాలంటే మార్పు రావాలన్నారు. ధరలు ఆకాశాన్నిఅంటాయని, అందరిమీద దాడులు జరుగుతున్నాయన్నారు. మళ్ళీ కూటమికి ఓటు వేస్తే నష్టపోతామన్నారు. పరిపాలన ఎక్కడా జరగడం లేదని, పరిపాలన పోలీస్ స్టేషన్లో మాత్రమే జరుగుతుందని ఎద్దేవా చేశారు. పనుల మీద సామాన్యుడు ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీసు స్టేషన్‌కి వెళ్తే చేతులు తడపాల్సిన దుస్థితి దాపురించిందని విమర్శించారు. చంద్రబాబు కళ్ళు తెరవటానికి ఈ ఎన్నికలలో వైసీపీ కి ఓటు వేయాలని పిలుపునిచ్చారు . నిన్న మొన్నటి వరకు తన దగ్గర ఉన్న నాయకులు జెండా మార్చారు. వారి దోపిడీ కి తన దగ్గర అకాశం ఉండదు కాబట్టే పార్టీ మారిపోయారంటూ ఆరోపణచేశారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, చీపురుపల్లి జడ్పీటీసీ అభ్యర్థి బెల్లాన వంశీకృష్ణ, చీపురుపల్లి మాజీ సర్పంచ్ బెల్లాన శ్రీదేవి, మాజీ ఎంపీపి ఇప్పిలి వెంకట నర్సమ్మ, బెల్లాన పావని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇరుపార్టీలు హోరా హోరీగా నిర్వహించిన ఎన్నికల ప్రచారం



ఉదయం ప్రతినిధి – మెరకముడిదాం

మండలంలో మంగళవారం సాయంత్రం వరకు ఇరు పార్టీలు హోరా హోరీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సాయింత్రం ఐదు గంటలతో ఎన్నికల ప్రచారం గడువు ముగియడంతో ఇరుపార్టీలు తమదైన సైలులో ప్రచారాన్ని నిర్వహించారు. వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి సత్తారు సుధారాణి ఎట్టి పరిస్థితిలోనూ విజయం తమనే వరిస్తుందని పూర్తి విశ్వాసంతో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఐతే తన ప్రచారంలో కలిసిన ప్రజలు ప్రభుత్వంపై వ్యతిరేకం వ్యక్త పరిచారని ఎట్టి పరిస్థితుల్లోనైనా తనే ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేసారు. ఇక టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి తాడ్డి రమణమ్మ తన భర్త నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజలకు అందించిన సేవలు తనకు విజయం చేకూర్చుతాయని అలాగే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎంపీపీ గా సన్యాసినాయుడు అందించిన సేవలు తనకు విజయం చేకూర్చుతాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇరుపార్టీల ఎంపీటీసీ అభ్యర్థులు గెలుపు పై ధీమాతో ప్రచారాన్ని హోరేత్తిస్తున్నారు.

ప్రలోభాలకు లొంగకుండా హస్తం గుర్తుకు ఓటు వేయండి

కాంగ్రెస్ అభ్యర్థి తీళ్ల గౌరీశంకరరావు ఇంటింటి ప్రచారం!



ఉదయం ప్రతినిధి – పార్వతీపురం

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి ఆఖరి రోజు కావడంతో పార్వతీపురం పరిధిలో రాజకీయ వేడి పీక్ స్టేజ్ కి చేరింది. ఇందులో భాగంగా భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి తీళ్ల గౌరీశంకరరావు తన మద్దతుదారులతో కలిసి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విస్తృత ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు.

ఆరు గ్రామాల్లో కాంగ్రెస్ హోరు : ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా తీళ్ల గౌరీశంకరరావు నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు పులిగుమ్మి, బంధలుప్పి, అంటివలస, వీరభద్రపురం, జమ్మిడివలస, మరియు జమదాల గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి పల్లెలోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష : ఈ సందర్భంగా జరిగిన ప్రచార సభల్లో కాంగ్రెస్ అభ్యర్థి గౌరీశంకరరావు మాట్లాడుతూ.. దేశంలో మరియు రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని కొనియాడారు. ఓటర్లు ఎవరూ కూడా ఇతరులు చేసే తాత్కాలిక ప్రలోభాలకు, ఆశలకు లొంగిపోవద్దని, ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సంక్షేమం, ప్రగతి సాధ్యమవుతుందని, ప్రజాస్వామ్య రక్షణ కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ముగింపు ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలక రంజిత్ కుమార్, గంటా మోహనరావులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం మున్సిపాలిటీ చైర్మన్‌తో పాటు వార్డుల్లో టిడిపికి పట్టం

- వైశ్యులు, ఆర్యవైశ్యులు వల్లే వైసీపీ చైర్మన్ అభ్యర్థి ఓటమి
- వైసీపీకి సరైన అభ్యర్థులు లేక వార్డుల్లో ఓటమి..!

ఉదయం ప్రతినిధి – పార్వతీపురం

ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న పురపాల సం ఘం పరిధి ఎన్నికలు లెక్కింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం జూనియర్ కళాశాలలో లేటుగా లెక్కింపు మొదలవుగా అనూహమైన పరిధిలో కౌంటింగ్ ప్రారంభించగా ఇప్పటివరకు 18 వార్డుల్లో 17వార్డుల్లో రెండవ వార్డ్ గేదెల రామారావు మూడో వార్డు బార్నాల సీతారాం నాలుగో వార్డ్ బార్నర్ పార్వతి ఆరో వార్డు గుంట్రెడ్డి పార్వతి ఏడవ వార్డు కళ్యాణి 8 వ వార్డు సత్యనారాయణ 11 వ వార్డు బాలగ మధు 12వ వార్డు నారాయణరావు 13వ వార్డు మధుసూదన 14 వ వార్డు లక్ష్మి 15వ వార్డులో రాధ కౌన్సిలర్లు గెలుపొందగా, వైసిపి నాలుగు వార్డులు వార్డుల్లో 9వ వార్డు, సత్యవతి, 16 వ వార్డు, 18 వార్డులో 24 వ వార్డు, వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. కూటము ధర్మంలో జనసేన ఐదో వార్డు నుండి గెలుపొందారు.పొత్తులో భాగంగా బిజెపి ఒకటో వార్డు నుండి వలిరెడ్డి పార్వతి గెలుపొందారు.10వ వార్డు ఇండిపెండెంట్ గా పోటీ చేసిన అభ్యర్థి శ్రీకాంత్ గెలుపొందారు. 19వ వార్డు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థి దుర్గా గెలుపొందారు .పార్వతిపురం మున్సిపాలిటీ చైర్మన్గా బెలగాం కరుణ 2990ఓట్లు మెజార్టీలో ముందంజలో ఉంది. వైసీపీ పలు వార్డుల్లో క్రాస్ ఓటుతో చితకుల బడింది. ఇంకా 2 రౌండ్లు లెక్కింపు ఆలస్యం కావడంతో చాలా టైం పడే అవకాశాలు ఉన్నాయి. ఏది ఏమైనా చైర్మన్ అభ్యర్థి పట్టణ ప్రజలు టిడిపికి పట్టం కట్టారు. వైసీపీకి సరైన చైర్మన్ అభ్యర్థి లేక సరైన వార్డు కౌన్సిలర్ లేక తీవ్రమైన నష్టం పార్టీకి ప్రజలు తీర్పునిచ్చారు.

కొత్త బగ్గాంలో వైఎస్ఆర్సిపిలోకి 20 కుటుంబాలు చేరిక



ఉదయం ప్రతినిధి – గజపతినగరం

మండలంలోని కొత్త బగ్గాము గ్రామంలో టిడిపి పార్టీని వీడి 20 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీలో మంగళవారం చేరారు. కొత్తబగ్గాము గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు చెల్లూరి ఆదినారాయణ, చెల్లూరి తిరుపతి, చెల్లూరి సురేష్, చెల్లూరి మాధవ, బొత్స రమణ, చెల్లూరి నాగభూషణం, బొత్స దేవుడు ,బొత్స శ్రీను ఆధ్వర్యంలో చేరిన ఈ కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త బొత్స అప్పల నరసయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అప్పల నరసయ్య మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రతి చోట చేరికల పరంపర కొనసాగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు మోసం చేశారన్నారు. మళ్లీ ప్రజలు మోసపోవద్దని కోరారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లి సంజీవరావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పైడపూ నాయుడు, తాడి గురునాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు అంకితభావంతో పని చేయాలి

ఆరోగ్య సమస్యలకు గల మూలాలు గుర్తించాలి : జిల్లా ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్



ఉదయం ప్రతినిధి – కొమరాడ

ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా అంకితభావంతో వైద్య సేవలందించాలని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. ఈ సందర్భంగా కూనేరు రామభద్రపురం, కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం సందర్శించి అక్కడ నిర్వహించిన ఆశ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం గ్రామాల పరిధిలో ఆరోగ్య సమాచారాన్ని ఆశ కార్యకర్తలను అడిగి తెలుసుకొని, వైద్య సేవలు అందిస్తున్న ప్రక్రియపై సమీక్షించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా హైరిస్క్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను కొనసాగించాలన్నారు. వారానికి రెండుసార్లు ఏ.ఎన్.ఎమ్ లు వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలన్నారు. ఆశ డే ఎజెండాలో అంశాలను సమీక్షిస్తూ న్యూమోనియా ఇతర శ్వాస సంబంధిత మరియు ఎదుగుదల సమస్యలను, ఫోర్ డి లక్షణాలు సత్వరమే గుర్తించి తగు చికిత్స అందేలా చూడలన్నారు. ఆర్.బి.ఎస్.కే స్కూల్ స్క్రీనింగ్ నివేదికలను పరిశీలించారు. అన్ని స్కూల్స్ లో టోఫీ (ఖాళీజు×) కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి కై సుస్థిర జీవనశైలి విధానాలపై అవగాహన కల్పించాలన్నారు. నీరు వృథా కాకుండా సద్వినియోగం పై శాఖల సమన్వయంతో అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్యపరమైన సమస్యలను సకాలంలో తెలియజేయడంలో ఆశలు కీలకంగా వ్యవహరించాలన్నారు. జిల్లా కలెక్టర్ గారు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వారి సూచనలను ఎప్పటికప్పుడు అమలు చేయాలన్నారు. ఆరోగ్య సమస్యలకు గల మూలాలు వైద్య సిబ్బంది గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా జి. దేవేంద్ర, డా పి. అనూప్ డా ఎం. హనిషా సూపర్వైజర్స్ బంగారు బాబు, నర్సింగరావు, శోభ, కృష్ణ శారద ,నిర్మల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

టిడిపి 20వ వార్డు కౌన్సిలర్ మంచుపల్లి సుందరి భారీ విజయం

ఉదయం ప్రతినిధి – పార్వతీపురం



పురపాలక సంఘం పరిధిలో టిడిపి 20 వార్డు కౌన్సిలర్ మంచుపల్లి సుందరి వైసిపి అభ్యర్థి పై నంగిరెడ్డి రాధాపై భారీ విజయం సాధించడం పట్ల కూటమి శ్రేణులు, అభి మానులు కుటుంబ సభ్యులు, స్నేహితులు భారీ సంబ రాలు చేసుకున్నారు. మంగళవారం కాలేజీ గ్రౌండ్ లో ఓట్ల లెక్కింపులో వైసీపీ అభ్యర్థి పై టీడీపీ అభ్యర్థి భారీ విజయంతో విజయం సంకేతాన్ని ఎగరవేశారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార నిమిత్త ములు వార్డులు నిరంతరం పర్యవేక్షించి ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ డమే బాధ్యతగా ముందుకు వెళ్తానని ఆమె తెలిపారు.ఈ విజయానికి కారణం గౌరవ ఎమ్మెల్యే విజయ్ చంద్ర చైర్మన్ అభ్యర్థి బెలగాం కరుణ జయ బాబు ఎంతో కృషి చేశారని తెలుపుతూ మరొకసారి వారికి ధన్యవాదములు తెలిపారు. మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో వార్డు సమస్యలపై గాలిమెత్తుతారని తెలిపారు.ఎన్నికల్లో వచ్చిన హామీలపై ప్రతి ఒక్కటి ప్రజలకు హామీలపై నెరవేర్చి విధంగా ఇచ్చే విధంగా ముందుకు వెళ్తానని ఏమన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో వార్డుల్లో పూర్తిగా నిర్లక్ష్యం విడిచిపెట్టి ప్రజల సమస్యలపై గాలికి విడిచిపెట్టారని ఆరోపించారు. ఎంతటి విజయనందించిన 20 వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి

జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు మాజీమంత్రి పడాల అరుణ



ఉదయం ప్రతినిధి – పార్వతీపురం

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైనటువంటి జడ్పిటిసి అభ్యర్థి మిత్తి రెడ్డి వెంకటరామ సింహాచలాన్ని స్థానిక ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. మంగళవారం ప్రచారానికి ఆఖరి రోజు కావడంతో దత్తరాజేరు మండలంలో మాజీ మంత్రి జనసేన నాయకురాలు పడాల అరుణ సుడిగాలి ప్రచారం చేపట్టారు మండలంలోని పెదకాద. గడసాము .భోజరాజపురం. ఎం లింగాలవలస గ్రామాల్లో ఆమె ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాకూటమి అభ్యర్థులు అయినటువంటి జడ్పిటిసి అభ్యర్థి రామ సింహాచలం స్థానిక ఎంపీటీసీ అభ్యర్థులను. అఖండ విజయంతో గెలిపించాలని ఆమె కోరారు

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి

జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు : మాజీమంత్రి పడాల అరుణ

ఉదయం ప్రతినిధి – కొమరాడ

రేపు జరగబోవు స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైనటువంటి జడ్పిటిసి అభ్యర్థి మిత్తిరెడ్డి వెంకటరామ సింహాచలాన్ని స్థానిక ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. మంగళవారం ప్రచారానికి ఆఖరి రోజు కావడంతో దత్తరాజేరు మండలంలో మాజీ మంత్రి జనసేన నాయకురాలు పడాల అరుణ సుడిగాలి ప్రచారం చేపట్టారు మండలంలోని పెదకాద. గడసాము.భోజరాజపురం. ఎం లింగాలవలస గ్రామాల్లో ఆమె ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాకూటమి అభ్యర్థులు అయినటువంటి జడ్పిటిసి అభ్యర్థి రామ సింహాచలం స్థానిక ఎంపీటీసీ అభ్యర్థులను. అఖండ విజయంతో గెలిపించాలని ఆమె కోరారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



ఉదయం ప్రతినిధి – పార్వతీపురం


పార్వతీపురం నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం బలిజిపేట మండలంలోని బడేవలస, సుభద్ర గ్రామాల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ, పార్వతీపురం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల జెండాలు ఎగురవేసేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. బలిజిపేట మండల ఎంపీటీసీ అభ్యర్థి బంకపల్లి సింహాచలంను సైకిల్ గుర్తుపై, జెడ్పీటీసీ జన సేన అభ్యర్థి పాలూరు చాందినిని గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు పక్కా రహదారుల నిర్మాణానికి తన వంతుగా నిధులు మంజూరు చేశామని తెలిపారు. గ్రామాల అభి వృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. గ్రామా లకు వస్తున్న ప్రతిపక్ష నాయకుల హామీల పట్ల అప్రమ త్తంగా ఉండాలని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కొన సాగింపునకు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మండల ఉపాధ్యక్షుడు బి. రామ్మోహన్ రావు, టీడీపీ నాయకులు రాంబాబు, సింహాచలం నాయుడు, కర్రి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో ఏపీ కేబినెట్ పునర్వ్యవస్థీకరణ!

ఉదయం ప్రతినిధి – విశాఖపట్టణం

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే ఏపీ కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందనే ప్రచారం ఊపందుకుంది. ప్రధానమైన మున్సిపల్ ఎన్నికలు ముగియడం, రెండు రోజుల్లో జడ్పీ, మండల పరిషత్ ఎన్నికలు కూడా పూర్తికానున్నాయి. అదేవిధంగా ఈ నెల 26, 28 తేదీలతోపాటు డిసెంబరు 2న మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రహసనం ముగియనుంది. ఇక 2029 ఎన్నికలే టార్గెట్ గా ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు డిసైడ్ అయ్యారని అంటున్నారు. డిసెంబరు 2న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత రాష్ట్ర మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించాలని సీఎం భావిస్తున్నారని పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. 2024 జూన్ లో రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చే డిసెంబరుతో రెండున్నరేళ్ల పాలన పూర్తి చేసుకుంటారు. ఇంకా రెండున్నరేళ్ల పాలన మిగిలివున్నప్పటికీ చివరి సంవత్సరం పూర్తిగా ఎన్నికలకే అంకితం చేయాల్సివుంటుందని అంటున్నారు. అంటే ఇంకా గట్టిగా ఏడాదిన్నర మాత్రమే ప్రభుత్వం పూర్తిస్థాయిలో పనిచేయనుందని, ఈ కారణంగా గత రెండున్నరేళ్ల పాలనను పునఃసమీక్షించుకోవడంతో పాటు లోపాలను సరిదిద్దుకునేందుకు వచ్చే ఏడాదిన్నర కాలం వినియోగించుకోవాలని సీఎం భావిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో ఒకవైపు రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు తమ బాధ్యతలను ఎలా నిర్వహిస్తున్నారో కూడా పర్యవేక్షిస్తున్నారని చెబుతున్నారు. గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన కూటమి పార్టీలలో చాలా మంది మంత్రి పదవులను ఆశిస్తున్నారు. ఇందులో కొందరికి తొలివిడతలో అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి త్వరలో విస్తరణ చేపట్టి ఎన్నికల జట్టును సిద్ధం చేయాలని భావిస్తున్నారని చెబుతున్నారు. అయితే ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్నవారిలో కొందరిని తప్పించి వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలనే ఆలోచన చేస్తున్నారనే ప్రచారం హీట్ ఎక్కిస్తోంది. ముఖ్యంగా ప్రతిపక్షం వైసీపీకి గట్టి పునాదులు ఉన్న రాయలసీమ, పల్నాడు జిల్లాల్లో కొత్తవారికి అవకాశం ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. రాయలసీమలో ప్రస్తుతం ఏడుగురు మంత్రులు ఉండగా, ఒకరిద్దరు తప్ప మిగిలిన వారు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని, వారితో ఎన్నికలకు వెళితే పార్టీకి పెద్దగా ప్రయోజనం ఉండదని సీఎం భావిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ప్రస్తుతం మంత్రులుగా ఉన్నవారు సొంత నియోజకవర్గం, జిల్లాల్లో వ్యతిరేకత ఎదుర్కొంటుండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఆలోచిస్తున్నారని చెబుతున్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో చాలా మంది కొత్తవారికి అవకాశం ఇవ్వడం కూడా ఈ పరిస్థితికి కారణంగా సీఎం భావిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో త్వరలో చేపట్టే మంత్రివర్గ విస్తరణలో అనువజ్ఞులను తీసుకోవాలన్న ప్రతిపాదనను సీరియస్ గా పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా రాయలసీమ జిల్లాల్లో వైసీపీని కంట్రోల్ చేసే నాయకుల కోసం సీఎం అన్వేషిస్తున్నారని చెబుతున్నారు. స్థానిక ఎన్నికల ఫలితాలను చూసి మంత్రులు, కొత్తగా మంత్రి పదవులు ఇచ్చే నేతలపై ఒక అవగాహనకు రావాలని సీఎం భావిస్తున్నారని అంటున్నారు. తమ జిల్లాలతోపాటు ఇంచార్జులుగా వ్యవహరిస్తున్న జిల్లాల్లో ఫలితాలను బేరీజు వేసి మంత్రుల పనితీరుపై అంచనాకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అదేసమయంలో ప్రత్యర్థిపై పైచేయి సాధించేలా వ్యూహరచన చేసిన నేతల సామర్థ్యాన్ని పరిశీలనకు తీసుకోవాలని, అటువంటి వారికి సముచిత గౌరవం కల్పించాలని సీఎం ఆలోచిస్తున్నారని అంటున్నారు. దీంతో జడ్పీ, మండల పరిషత్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేలా మంత్రులు, ఎమ్మెల్యేలు పోటాపోటీగా పనిచేస్తున్నట్లు టీడీపీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి

వరుస తుఫాన్లు... ఏం జరుగుతోంది



ఉదయం ప్రతినిధి – విజయవాడ

వారం రోజుల వ్యవధిలో ఏర్పడిన రెండు తుఫాన్లు ఏపీలో వర్షాభావాన్ని పూర్తిగా తగ్గించేశాయనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులపై ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొనే ముఖ్యమంత్రి చంద్రబాబుకు రెండు తుఫాన్లు చాలా మేలు చేశాయని విశ్లేషిస్తున్నారు. తుఫాన్ కారణంగా చాలా నష్టం జరిగినప్పటికీ, భారీ వర్షాల కారణంగా వేసవి సవాళ్లను అధిగమించేలా అవకాశం లభించిందని అంటున్నారు. ప్రస్తుతం చేతికందిన పంట కొంతవరకు దెబ్బతిన్నప్పటికీ, రెండో పంటకు పుష్కలంగా నీరు లభించిందని చెబుతున్నారు. ప్రస్తుతానికి ఇటు రైతుకు అటు ప్రభుత్వానికి నష్టం జరిగినా, ఎల్ నినో ప్రభావం నుంచి రాష్ట్రం పూర్తిగా బయటపడటంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఊరట లభించినట్లేనని అంటున్నారు. ఎల్ నినో కారణంగా ఈ ఏడాది రాష్ట్రం తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంది. సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో రాష్ట్రంలో దాదాపు 450 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయని అంటున్నారు. పంట దిగుబడులు తగ్గిపోతాయనే ఆందోళన ఎక్కువ కావడంతో మార్కెట్లో అనేక రకాల సరకులకు డిమాండ్ పెరిగిపోయింది. దీంతో ఎన్నడూ లేనట్లు నిత్యావసర వస్తువుల ధరలు నింగిని తాకుతున్నాయి. దీంతో ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోందని చెబుతున్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబును రాజకీయంగా ఇరుకన పెట్టేందుకు ప్రత్యర్థులు ఈ వాతావరణ పరిస్థితులను కూడా వాడుకుంటున్నారు. రాష్ట్రానికి చెందిన ప్రధాన ప్రతిపక్ష నేతలతోపాటు తెలంగాణకు చెందిన ఒకరిద్దరు ఎమ్మెల్యేలు సైతం చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వర్షాలు కురవవు అనే సెంటిమెంటు ద్వారా రాజకీయం చేయాలని చూశారని అంటున్నారు. అయితే అనూహ్యంగా గత వారం రోజుల్లో రెండు తుఫాన్లు ఏర్పడటంతో రాష్ట్రం వర్షాభావ పరిస్థితుల నుంచి బయటపడిందని అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత నెల 28న కోనసీమ తీరాన్ని తాకిన అర్నబ్ తుఫాన్ వల్ల శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు మంచి వర్షాలే కురిశాయి. ఈ వర్షాల కారణంగా 31 వేల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దాదాపు 20 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ వర్షాల వల్ల జరిగిన నష్టానికి సమానంగా మేలు కూడా జరిగిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదపు కోస్తా ప్రాంతంలో పుష్కలంగా నీరు చేరిందని, అన్ని చెరువులు, రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయని చెబుతున్నారు. వాగులు, వంకలు, గెడ్డలు పొంగిపొర్లడంతో రానున్న వేసవికి తాగునీటి సమస్య తలెత్తే అవకాశం లేదని విశ్లేషిస్తున్నారు. వాస్తవానికి ఎల్ నినో కారణంగా 2027 జూన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేదని అంటున్నారు. దీనివల్ల తాగునీటికి కటకటలాడాల్సిన పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. పొరుగున ఉన్న తెలంగాణలో ఇప్పటికే ఈ సమస్య మొదలైందన్న వార్తలు వస్తున్నాయి. అయితే ఏపీకి మాత్రం రెండు తుఫాన్లు తాగునీటి ముప్పు లేకుండా చేశాయని, అదే సమయంలో రబీ పంటలకు సాగునీటి చింత లేకుండా పోయిందని వ్యాఖ్యానిస్తున్నారు. అర్నాబ్ కారణంగా శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు మంచి వర్షాలు కురిస్తే, ఇప్పుడు మురసు తుఫాన్ వల్ల ప్రకాశం, నెల్లూరు, మార్కాపురం, పల్నాడు జిల్లాల తోపాటు రాయలసీమలో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. అంతేకాకుండా ఎగువ ప్రాంతంలో వర్షాలు లేక ఈ సీజన్ లో చుక్క నీరు కూడా చేరని పులిచింతల, నాగార్జున సాగర్ కు భారీగా వరద వచ్చే అవకాశం ఉందన్న అంచనాలు ఆ ప్రాజెక్టుల కింద ఉన్న రైతుల్లో ఆశలు రేపుతున్నాయని చెబుతున్నారు. మొత్తానికి ఈ పరిస్థితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఊరటనిస్తున్నట్లుగా విశ్లేషిస్తున్నారు. రాష్ట్రానికి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసిన చంద్రబాబు హయాంలో వర్షాభావ పరిస్థితు లు ఎదురవడం అత్యంత సహజమే అయినప్పటికీ ఆయన రాజకీయ ప్రత్యర్థులు ప్రకృతి శాపంగా విమ ర్శలు చేయడం ద్వారా సీఎంను మానసికంగా ఇబ్బంది పెట్టేవారని అంటున్నారు. అయితే ఈ సారి ప్రకృతి ఇలాంటి విమర్శలకు అవకాశం ఇవ్వకుండా తాను చంద్రబాబు పక్షాన ఉన్నట్లు నిరూపిస్తోందని అంటున్నా రు. గత ఆగస్టులో కర్ణాటక, మహారాష్ట్రల్లో కురిసిన వర్షాలకు కృష్ణా, గోదావరి నదులకు ఒకేసారి వరదలు వచ్చాయి. శ్రీశైలం, పోతిరెడ్డిపాడు లిఫ్ట్ ద్వారా రాయల సీమకు నీటిని తరలించి ఆ ప్రాంతంలో పంటలను కాపాడగలిగారని అంటున్నారు. ఇదే సమయంలో పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోసి కృష్ణా డెల్టాకు కరువు ఛాయలు లేకుండా జాగ్రత్త పడ్డారు. ఇప్పుడు మిగిలిన ప్రాంతంలోనూ తుఫాను కారణంగా వర్షాలు కురిసి నీటి కొరత లేకుండా పోయిందని విశ్లేషిస్తున్నారు. ఇదంతా గమనిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబుకు పరిస్థితులు అనుకూలిస్తున్నట్లుగా భావించాల్సివస్తోందని అంటున్నారు.

ఒడిశా పోలీసులపై తిరగబడ్డ కొటియా ప్రజలు

బారికేడ్లను విసిరేసి, ఆగ్రహం వ్యక్తం చేసిన వైనం



ఉదయం ప్రతినిధి – సాలూరు

ఎట్టకేలకు వివాదస్పద కొటియా గ్రూపు గ్రామాల ప్రజలు ఒడిశా పోలీసులు, అధికారులపై తిరగబడ్డారు. ఏపీలో జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో కొటియా గ్రామాల ప్రజలు పాల్గొనకుండా ఒడిశా అధికారులు 21 వివాదాస్పద గ్రామాలను అష్టదిగ్బంధం కావించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా ఆయా గ్రామాల ప్రజలకు ఏపీ ప్రభుత్వం అందజేసేందుకు లారీపై తీసుకు వెళుతున్న రేషన్ బియ్యాన్ని సైతం ఒడిశా అధికారులు అడ్డుకున్నారు. దీంతో వీరి చేష్టలను గమనించిన దొరల తాడి వలస, మూల తాడివలస తదితర గ్రామాల ప్రజలు మూకుమ్మడిగా విచ్చేసి ఒడిశా అధికారులు, పోలీసులపై తిరగబడ్డారు. తమ గ్రామాల ముందు ఆ రాష్ట్ర అధికారులు ఏర్పాటు చేసిన బారికేడ్లను వారి కళ్ళ ముందే విసిరి పారేశారు. ఈ సందర్భంగా ప్రజలు, ఒడిశా పోలీసుల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. ప్రజల యొక్క ఆగ్రహాన్ని చూసిన ఆ రాష్ట్ర అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. ఈ సందర్భంగా దొరల తాడి వలసకు చెందిన ప్రసాద్ ఒడిశా అధికారుల తీరును ఎండగట్టారు. మాకు నచ్చిన వైపు ఉంటామని, వద్దు అనే అధికారం ఎవరికీ లేదని, తాము ఎక్కడికి వెళ్లాలి, ఏం చేయాలి, ఎవరికి ఓటు వేయాలి, ఎవరు ఇచ్చిన పథకాలను అందుకోవాలనేది మేమే నిర్ణయించుకుంటామని, ఇందులో వేరొకరి జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. కాగా ఈనెల 5వ తేదీన మండలంలో జరగనున్న ప్రాదేశిక ఎన్నికల్లో(స్థానిక ఎన్నికలు)వివాదస్పద కొటియా గ్రామాల ప్రజలు పాల్గొనకుండా చేసే ందుకు గత పది రోజులుగా ఒడిశా యంత్రాంగం, అధికార, ప్రతిపక్ష నాయకులు శత విధాలుగా ప్రయత్నిస్తున్నారు. అయితే మంగళవారం వారి ఆగడాలు శ్రుతి మించడంతో ప్రజలు తిరగబడ్డారు. కాగా ఈ విషయమై ఏపీ ప్రభుత్వం, అధికారుల తీరు ప్రజలకు అంతు పట్టడం లేదు. దీంతో ఈనెల ఐదవ తేదీన జరగనున్న ఎన్నిక సందర్భంగా ఏం జరగనుందో వేచి చూడాల్సి ఉంది.

టిడిపి 23వ వార్డు కౌన్సిలర్ గిరిపట్నాయక్

భారీ మెజార్టీతో విజయం

ఉదయం ప్రతినిధి – పార్వతీపురం



పురపాలక సంఘం పరిధిలో టిడిపి 23 వ వార్డులో టిడిపి అభ్యర్థి గిరి పట్నాయక్ తన సమీప వైసిపి అభ్యర్థి మాజీ చైర్మన్ బోను గౌరీశ్వరి పై భారీ విజయం సాధించడం పట్ల కూటమి శ్రేణులు, అభిమానులు కుటుంబ సభ్యులు, స్నేహితులు భారీ సంబరాలు చేసుకున్నారు. మంగళవారం కాలేజీ గ్రౌండ్ లో జరిగిన ఓట్ల లెక్కింపులో వైసీపీ అభ్యర్థి పై 655 ఓట్ల మెజార్టీతో భారీ విజయంతో విజయకేతనాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో వార్డులో తిరిగిన సందర్భంగా తాను వార్డు సమస్యలను, కష్టాలు తెలుసుకున్నానని తాను గెలిచిన నిరంతరం పర్యవేక్షించి ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే బాధ్యతగా ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ విజయానికి కారణం గౌరవ ఎమ్మెల్యే విజయ్ చంద్ర చైర్మన్ అభ్యర్థి బెలగాం కరుణ (జయ బాబు) ఎంతో కృషి చేశారని తెలుపుతూ మరొకసారి వారికి ధన్యవాదములు తెలిపారు. మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో వార్డు సమస్యలపై గలమెత్తుతానని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ప్రతి ఒక్కటి నెరవేర్చే విధంగా ముందుకు వెళ్తానని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో సమస్యలపై పూర్తిగా నిర్లక్ష్యం వహించి ప్రజల సమస్యలను గాలికి విడిచిపెట్టారని ఆరోపించారు. ఎంతటి విజయనందించిన 23 వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నా విజయాన్ని కారణమైన ప్రతి ఒక్క ఓటర్ కి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

విజయసాయిరెడ్డి పార్టీలోకి టీడీపీ నేత

ఉదయం ప్రతినిధి – నెల్లూరు

సీనియర్ నేత, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు ఓవీ రమణ తెలుగుదేశం పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఆయన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.. పార్టీ ఒంటెద్దు పోకడలు నచ్చక పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. ఆయన విజయసాయిరెడ్డి కి అండగా నిలుస్తానని.. ఆయన ఏర్పాటు చేయబోయే కొత్త పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. విజయసాయిరెడ్డి నవంబర్ 11న పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి దసరా పండుగ సమయంలో పార్టీ ఏర్పాటు చేయాలని భావించారు..కానీ స్థానిక సంస్థల ఎన్నికలతో పాటుగా ఇతర కారణాల దృష్ట్యా నిర్ణయం మార్చుకున్నారు. ఈ నెలలోనే ఆయన కొత్త పార్టీ ప్రారంభించ నున్నారు.విజయసాయిరెడ్డి గత నెలలో తిరుపతిలో తన పార్టీ గురించి ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడారు. అనంతరం మరుసటి రోజు శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వేంకటేశ్వర స్వామిని విజయసాయి దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన ఆయన.. కొత్త పార్టీ విర్భావం, తనతో కలిసి పనిచేయబోయే వారి గురించి చెప్పుకొచ్చారు. కొత్త పార్టీకి స్వామి వారి ఆశీస్సులు పొందినట్లు తెలిపారు. అలాగే తన సహచుడు ఓవీ రమణను కొత్త పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. తాము గతంలో నాలుగేళ్ల పాటు టీటీడీ బోర్డు సభ్యులుగా కలిసి పని చేశామని విజయసాయిరెడ్డి గుర్తు చేసుకున్నారు. నూతన పార్టీలో ఇద్దరం కలిసి విజయం సాధిస్తామన్నారు. విజయసాయిరెడ్డి ఆహ్వానం మేరకు కొత్త పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. తిరుపతికి చెందిన ఓవీ రమణ టీడీపీలో కీలక నేతగా ఎదిగారు. అయితే 2019లో ఆయన బీజేపీలో చేరారు.. 2020లో పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించారనే కారణంతో బీజేపీ ఆయనను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఆయన తిరిగి టీడీపీలో చేరి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఆయన గతంలో టీటీడీ పాలకమండలి సభ్యుడిగా కూడా పనిచేశారు. తిరుమల లడ్డూ నాణ్యత, ఆలయాల రక్షణ వంటి పలు అంశాలపై ఓవీ రమణ మాట్లాడారు. అయితే ఆయన టీడీపీకి రాజీనామా చేసి విజయసాయిరెడ్డి కొత్త పార్టీలో చేరతాననడం ఆసక్తికరంగా మారింది.

మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ కు సర్వం సిద్ధం

ఉదయం ప్రతినిధి – అనంతపురం

అనంతపురం సాయిబాబా కాలేజీలో మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ మంగళవారం ఉదయం ప్రారంభమయింది. 62 డివిజన్లకు.. 62 టేబుళ్లు ఏర్పాటు చేసారు. మేయర్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు కోసం 24 టేబుళ్లు ఏర్పాటు చేసారు. 25 ఓట్లు చొప్పున కట్టలు కట్టి... లెక్కించనున్నారు. జిల్లాలో తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం మునిసిపాలిటీలకు కౌంటింగ్ ఏర్పాట్లు జరిగాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో పెనుకొండ, మడకశిర, హిందూపురం పుట్టపర్తి ధర్మవరం, కదిరి మునిసిపాలిటీ లకు కౌంటింగ్ జరగనుంది. ఈ నేపధ్యంలో పోలీసులు కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేసారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



ఉదయం ప్రతినిధి - పార్వతీపురం

పార్వతీపురం నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం బలిజిపేట మండలంలోని బడేవలస, సుభద్ర గ్రామాల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా భారీ ర్యాలీ చేపట్టారు.అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ, పార్వతీపురం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల జెండాలు ఎగురవేసేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.బలిజిపేట మండల ఎంపీటీసీ అభ్యర్థి బంకపల్లి సింహాచలంను సైకిల్ గుర్తుపై, జెడ్పీటీసీ జనసేన అభ్యర్థి పాలూరు చాందినిని గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు పక్కా రహదారుల నిర్మాణానికి తన వంతుగా నిధులు మంజూరు చేశామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. గ్రామాలకు వస్తున్న ప్రతిపక్ష నాయకుల హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కొనసాగింపునకు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బి. రామ్మోహన్ రావు, టీడీపీ నాయకులు రాంబాబు, సింహాచలం నాయుడు, కర్రి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లబురిడీ, బందలుప్పిలో ఐక్యంగా పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలి

ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



ఉదయం ప్రతినిధి - పార్వతీపురం

పార్వతీపురం మండలంలో తెలుగుదేశం పార్టీకి బలమైన పట్టున్న తాళ్లబురిడీ, బందలుప్పి సెగ్మెంట్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన మంగళవారం ఆయన తాళ్లబురిడీ, బందలుప్పి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. జెడ్పీటీసీ కూటమి అభ్యర్థి, బీజేపీకి చెందిన ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఎంపీటీసీ అభ్యర్థులు శంభంగి సత్యనారాయణ (ఈశ్వరరావు), దాసరి సింహాచలంలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ, గత వైసీపీ పాలనలో టీడీపీలో నెలకొన్న అనైక్యతను రాజకీయంగా ఉపయోగించుకుని ఆయా గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రస్తుతం పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ఐకమత్యంతో పనిచేయాలని, ఈ రెండు స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో గ్రామాల్లో చేపట్టిన రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నాయకులకు సూచించారు.ఎన్నికల్లో జెడ్పీటీసీ అభ్యర్థికి కమలం గుర్తుపై, ఎంపీటీసీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజయచంద్ర ప్రజలను అభ్యర్థించారు.

పావని కోసం బిజెపి ముమ్మర ప్రచారం.. సర్వశక్తులు ఒడ్డుతున్న బిజెపి శ్రేణులు





ఉదయం ప్రతినిధి - గజపతినగరం

స్థానిక ఎన్నికలు ఆఖరి ఘట్టానికి చేరుకోవడంతో ప్రచారానికి ఆఖరి రోజు కావడంతో మండల కేంద్రంలో బిజెపి ప్రచారంతో హోరెత్తించింది తమ పార్టీ బిజెపి లో కీలక బాధ్యతలు వహించి రాష్ట్ర కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రెడ్డి పావని కోసం బిజెపి శ్రేణులు సర్వసం ఒడ్డుతూ అహర్నిశలు గెలుపు కోసం కృషి చేస్తూన్నారు తుఫాన్ లో కూడా ముమ్మర ప్రచారం కొనసాగిస్తున్నారు గజపతినగరం జడ్పిటిసి కూటమి అభ్యర్థిగా రెడ్డి పావని పోటీ చేయటంతో బిజెపి శ్రేణులకు సవాల్ గా మారింది ఎలాగైనా కూటమి లో భాగంగా జడ్పిటిసి టికెట్టు పావని కి కేటాయించడంతో గెలుపు కోసం బిజెపి కార్యకర్తలు అహర్నసులు కష్టపడుతూ కార్యకర్త నుండి జిల్లా స్థాయి నాయకుల వరకు సర్వస్వం ఒడ్డుతూ రెడ్డి పావని విజయం కోసం గ్రామ గ్రామాల్లో బిజెపి. తెలుగుదేశం. జనసేన జెండా పట్టుకొని మహిళా కార్యకర్తలు ప్రచారంలో దూసుకుపోతున్నారు మరి ఒకటి రెండు రోజుల్లో పోలింగ్ జరుగునుండటంతో కూటమి అభ్యర్థి రెడ్డి పావని పై వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి మండల సూర్య కళకు పోటీ జరగనుండటంతో మండల ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు ఈ క్రమంలో బిజెపి తరపున కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రెడ్డి పావని కి కూటమి శ్రేణులు ఎంతవరకు సహకరిస్తారో వేచి చూద్దాం.

ఓట్ల లెక్కింపు ప్రక్రియ, భద్రత ఏర్పాట్లు క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించిన జిల్లా ఎస్పీ

ఓట్ల లెక్కింపు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు చేపట్టాం : ఎస్పీ

ఉదయం ప్రతినిధి - పార్వతీపురం




పార్వతీపురం మన్యం జిల్లాలో పార్వతీపురం, సాలూరు, పాలకొండ మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. దీనిలో భాగంగా పార్వతీపురం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు. ప్రవేశ నిష్క్రమణ మార్గాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా ఎవరిని లోపలికి అనుమతించరాదు. కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, డ్రోన్ కెమెరాలతో కౌంటింగ్ కేంద్రాల పరిసరాలను నిరంతరం నిఘాలో ఉంచాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు విధానం, సిబ్బంది పనితీరు, భద్రతా చర్యలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో భద్రతాపరంగా ఎలాంటి లోపాలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా అదనపు ఎస్పీ ఎం. వెంకటేశ్వర రావు, పార్వతీపురం పట్టణ సీఐ వెంకట్రావు, రూరల్ సీఐ రంగనాథం, డిసియార్బి సీఐరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

సాలూరు మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపును పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఈసి మార్గదర్శకాల ప్రకారమే కౌంటింగ్ : కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి

ఉదయం ప్రతినిధి - సాలూరు



పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, కౌంటింగ్ టేబుళ్లు, సిబ్బంది విధులు, రౌండ్ల వారీగా ఫలితాల నమోదు ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లు గురించి డి.ఎస్.పి. సిహెచ్. వెంకట ఆదిశేషయ్య కలెక్టర్ కు వివరించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ పెట్టెలను తెరిచి లెక్కింపు చేపడుతున్నామని, ప్రతి రౌండ్ ఫలితాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే అధికారికంగా వెల్లడించేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, అనుమతి పత్రాలు ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లు, మీడియా ప్రతినిధులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నామని చెప్పారు. అలాగే కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు లేదా ఎలాంటి నిషేధిత వస్తువులను తీసుకురావడానికి వీల్లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాలూరు మున్సిపల్ ప్రత్యేక అధికారి, సబ్ కలెక్టర్ సచిన్ ఆర్చిత రహరి, మునిసిపల్ కమీషనర్ బి. శంకరరావు, తహసీల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోండి

ఎస్ ఐ కే కిరణ్ కుమార్ నాయుడు




ఉదయం ప్రతినిధి - గజపతినగరం

గురువారం జరగబోవు స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో ప్రతి ఒక్కరు కూడా శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై కే కిరణ్ కుమార్ నాయుడు అన్నారు గ్రామంలో ఉన్న ప్రజలకు డ్యూటీలో ఉన్న పోలీసులకు ప్రజలు ఓటర్లు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పోలింగ్ రోజు శాంతియుతంగా ఉండాలని లేనిపోని గొడవలు అల్లర్లు సృష్టించకూడదని ఒకరినొకరు బాధ్యతేయతంగా గౌరవించుకోవాలని పోలింగ్ కేంద్రం వద్ద దురుసు గా ప్రవర్తించరాదని పవిత్రమైన ఓటు ను గౌరవంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు పోలింగ్ సమయంలో మద్యం సేవించి అల్లర్లు సృష్టించ రాదని తెలిపారు గ్రామాల్లో జనాలు గుమ్మ గుడి ఉండరాదని 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తక్షణమే పోలీసు సహకరశీ లభిస్తుందని ఆయన తెలిపారు

ప్రచారంలో బుల్లెట్‌లా దూసుకుపోతున్న ఎంపీటీసీ టిడిపి అభ్యర్థి అట్టాడ





ఉదయం ప్రతినిధి - గజపతినగరం

మండల కేంద్రం పురిటి పెంట తెలుగుదేశం ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అట్టాడ లక్ష్మశీ నాయుడు ప్రచా రంలో బుల్లెట్ లా దూసుకుపోతున్నారు పగలు రాత్రి అని తేడా లేకుండా గడప గడపకు వెళ్లి ఓటర్ ను అభ్య ర్థిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని పురటిపెంట న్యూ కాలనీ బాలాజీ నగర్ పాత రోడ్డు రైల్వే స్టేషన్ ఏరియాలో ముమ్మర ప్రచారం కొనసాగిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. గతంలో లక్ష్మమనా యుడు తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడిగా మాజీ సర్పంచ్ గా ఆత్మ కమిటీ చైర్మన్‌గా పలు పదవులు అలంకరించిన నాయుడు మండల కేంద్రానికి సుపరిచితుడు కావడంతో ఆయన విజయం నల్లేరు మీద నడక అని మండల కేంద్రంలో ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు ప్రచారంలో ప్రజ లను కలుస్తూ సమస్యలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సహకారంతో పరిష్కరిస్తామని గ్రామంలో రోడ్లు డ్రైనేజీ విద్యా ఉపాధి సంక్షేమం తదితర అంశాలపై తనకు అవగాహన ఉందని తప్పకుండా ప్రజల సమస్యలు పరి ష్కరిస్తానని అన్నారు ప్రచారానికి ఆఖరి రోజు కావడం తో గజపతినగరం మండల కేంద్రంలో లక్ష్మశీనాయుడు ముమ్మర ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తూ తన అఖండ విజయం చేకూర్చాలని కోరారు

వైసిపి సీనియర్ నాయకులు మండల సురేష్ ఆధ్వర్యంలో ఆఖరి రోజు వైసిపి భారీ ర్యాలీ



ఉదయం ప్రతినిధి - గజపతినగరం

స్థానిక ఎన్నికలకు ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులు ఆఖరి రోజు కావడంతో వైసిపి జడ్పిటిసి అభ్యర్థి మండల సూర్య కళ భారీ ర్యాలీ చేపట్టారు మంగళవారం నాడు మండల కేంద్రం గజపతినగరంలో వైసిపి సీనియర్ నాయకులు మండల సురేష్ ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మండల సురేష్ మాట్లాడుతూ తన సతీమణి మండల సూర్య కళను ఆదరించి అఖండ మెజార్టీ చేకూర్చాలని ప్రజలను కోరారు ఈ సందర్భంగా పురవీధుల్లో వైసీపీ ర్యాలీ చేపట్టారు ఈ కార్యక్రమంలో వైసిపి ఎంపీటీసీ అభ్యర్థులు ఎడ్ల శ్రీలక్ష్మి గురుబిల్లి ఆచ్చుశీనాయుడు. వైసిపి నాయకులు కర్రి రామనాయుడుఎడ్ల గోపి శర రమణ బూర్ల కృష్ణ. గెద్ద గణేష్. కర్రీ శ్రీనివాసరావు ఊజురు శ్రీనివాసరావు టి. ఆల్తిరామనాయుడు బుజ్జి. వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు

పోటా, పోటీగా అభ్యర్థుల ప్రచారం







ఉదయం ప్రతినిధి - గుమ్మలక్ష్మీపురం

స్థానిక సంస్థలకు ప్రచారానికి చివరి రోజు కావడంతో గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో వైసిపి, కూటమి జనసేన, ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ ప్రచారంతో హోరెత్తించారు. గెలుపుకోసం నువ్వ నేనా అన్నట్టు ప్రచారం కొనసాగించారు. వైసిపి జడ్పీటీసీ అభ్యర్థి బొత్తాడ గౌరీశంక రరావు, ఎంపిటిసి అభ్యర్థిగా పెంకి భారతి, ప్రచారం కొన సాగించగా, జనసేన కూటమి అభ్యర్థి పాలక క్రాంతికు మార్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాడి సుదర్శనారావు ప్రచారం చేశారు.

నెల్లిమర్ల నగర పంచాయతీ చైర్మన్‌గా

స్వతంత్ర అభ్యర్థి లెంక అప్పల నాయుడు విజయం



- చైర్‌పర్సన్ ఎన్నికలో 7,605 ఓట్లు సాధించిన లెంక అప్పల నాయుడు
- 23 వార్డుల్లో టీడీపీ 10, స్వతంత్రులు 6, జనసేన 4, వైఎస్సార్‌సీపీ 3 స్థానాలు

ఉదయం ప్రతినిధి – విజయనగరం

నెల్లిమర్ల నగర పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయింది. చైర్‌పర్సన్ స్థానంతో పాటు మొత్తం 23 వార్డులకు సంబంధించి ఆరు రౌండ్లలో జరిగిన ఓట్ల లెక్కింపు అనంతరం తుది ఫలితాలు వెల్లడయ్యాయి. చైర్‌పర్సన్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన లెంక అప్పల నాయుడు 7,605 ఓట్లు సాధించి విజయం సాధించారు. చైర్‌పర్సన్ ఎన్నికలో అభ్యర్థుల వారీగా నమోదైన ఓట్ల వివరాలు పరిశీలిస్తే, స్వతంత్ర అభ్యర్థి లెంక అప్పల నాయుడుకు 7,605 ఓట్లు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి 4,007 ఓట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 3,056 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 71 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 112 ఓట్లు నమోదయ్యాయి. అదేవిధంగా 570 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. మొత్తం 15,421 ఓట్లు పోలయ్యాయి.వార్డుల వారీగా విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డులో ధనలక్ష్మి కొట్టాల (జనసేన), 2వ వార్డులో కళ్ల బంగారమ్మ (టీడీపీ), 3వ వార్డులో పద్మావతి అల్తి (టీడీపీ), 4వ వార్డులో నారాయణ రావు నాడిపెన (స్వతంత్ర), 5వ వార్డులో బంకారు భానుప్రకాష్ (జనసేన), 6వ వార్డులో రవ్వ అమూల్య రాణి (జనసేన), 7వ వార్డులో బైరెడ్డి పూర్ణ (టీడీపీ), 8వ వార్డులో దేవి చందన (టీడీపీ), 9వ వార్డులో కాళిశెట్టి కన్నం నాయుడు (టీడీపీ), 10వ వార్డులో రెడ్డి వెంకట గురునాయుడు (టీడీపీ), 11వ వార్డులో పంచాది రమణమ్మ (టీడీపీ), 12వ వార్డులో బేపాల తులసి (టీడీపీ), 13వ వార్డులో అప్పలనారాయణ పాలవలస (జనసేన), 14వ వార్డులో చైతన్య కుమార్ కొండేటి (స్వతంత్ర), 15వ వార్డులో అశోక్ కుమార్ మొంగం (వైఎస్సార్‌సీపీ), 16వ వార్డులో లక్ష్మి ముడుమంచి (టీడీపీ), 17వ వార్డులో ఆదినారాయణ మజ్జి (టీడీపీ), 18వ వార్డులో గంట గౌరి (వైఎస్సార్‌సీపీ), 19వ వార్డులో కల్యాణపు మేనక (స్వతంత్ర), 20వ వార్డులో పోలుబోతు నారాయణమూర్తి (వైఎస్సార్‌సీపీ), 21వ వార్డులో నల్లి బంగారు చంద్ర శేఖర్ రావు (స్వతంత్ర), 22వ వార్డులో కళ్ల హేమంత్ కుమార్ (స్వతంత్ర), 23వ వార్డులో మద్దిల శ్రీను (స్వతంత్ర) విజయం సాధించారు.

ఎన్నికల ఫలితాల్లో టీడీపీకి అత్యధిక వార్డులు

నెల్లిమర్ల నగర పంచాయతీ ఎన్నికల తుది ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ 10 వార్డులను కైవసం చేసుకుని అత్యధిక స్థానాలు సాధించిన పార్టీగా నిలిచింది. స్వతంత్ర అభ్యర్థులు ఆరు వార్డుల్లో విజయం సాధించగా, జనసేన నాలుగు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు వార్డులను దక్కించుకున్నాయి. చైర్‌పర్సన్ స్థానంలో స్వతంత్ర అభ్యర్థి లెంక అప్పల నాయుడు విజయం సాధించడం, వార్డుల ఎన్నికల్లో వివిధ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా గెలుపొందడం నెల్లిమర్ల నగర పంచాయతీ ఎన్నికల ప్రత్యేకతగా నిలిచింది.

ముగిసిన ఓట్ల లెక్కింపు






ఉదయం ప్రతినిధి – విజయనగరం

విజయనగరం నగరపాలక సంస్థ కు జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక రాజీవ్ స్టేడియం లో జరిగిన ఓట్ల లెక్కింపు లో తొలుత మేయర్ అభ్యర్థులకు సంబంధించిన 647 పోస్టల్ బేలట్లను లెక్కించారు. ఇందులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అవనాపు భార్గవి కి380 ఓట్లు,వైకాపా అభ్యర్థి కోలగట్ల శ్రావణికి 232 ఓట్లు పడగా నోటా కి6, చెల్లనివి 16 కాగా మిగిలినవి ఇతరులకు లభించాయి. మొత్తం 62 డివిజన్లకు గాను 31 టేబుళ్లు ఏర్పాటుచేసి రెండు రౌండ్లలో ఓట్లను లెక్కించారు. అలాగే నెల్లిమర్ల నగర పంచాయతీ కి సంబంధించిన ఓట్ల లెక్కింపు 4o3 గా టేబుళ్లు ఏర్పాటుచేసి ఆరు రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగింది. బొబ్బిలి మున్సిపాలిటీకి సంబంధించిన ఓట్ల లెక్కింపు గ్రోత్ సెంటర్ లో జరిగింది. 9 టేబుళ్లు ఏర్పాటుచేసి ఆరు రౌండ్లలో లెక్కింపు జరిగింది. అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్లను విధించి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లను, మంచినీటి సీసాలను, తిను బండారాలను అనుమతించలేదు. జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తదితరులు ఎప్పటికప్పుడు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను పరిశీలించారు. ఓ వైపున జోరున వర్షం కురుస్తుండడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి.

అభివృద్ధి సాధించాలంటే.. డబల్ ఇంజన్ సర్కార్‌ని గెలిపించండి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ఉదయం ప్రతినిధి – గజపతినగరం

మండల కేంద్రం గజపతినగరంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సుడిగాలి పర్యటన చేసి ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పిటిసి అభ్యర్థి రెడ్డి పావని అలాగే ఎంపీటీసీ వన్ అభ్యర్థి కలిగి స్వాతి. మత్సా ధనంజయినీ గెలిపించాలని మంత్రి శ్రీనివాస్ కోరారు. మంగళవారం నాడు ప్రచారానికి ఆఖరి రోజు కావడంతో గజపతినగరంలో తెలుగుదేశం పార్టీ భారీ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చాక కోట్ల రూపాయలతో గజపతినగరం నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని చెప్పారు అభివృద్ధి కావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ అయినటు వంటి మహాకూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా కూటమి బలపరిచినటువంటి జడ్పిటిసి అభ్యర్థి రెడ్డి పావని మిగతా ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులు మర్రపు సురేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి వి గోపాలరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రి శ్రీదేవి. నరవ కొండమ్మ. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పార్వతీపురం పురపోరు కౌంటింగ్‌లో తీవ్ర కలకలం

ఉదయం ప్రతినిధి – పార్వతీపురం మున్సిపల్

పార్వతీపురం మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద నేడు (మంగళవారం) తీవ్ర కలకలం రేగింది. ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కావాల్సిన సమయంలో.. స్ట్రాంగ్ రూమ్ తాళాలు కనిపించకుండా పోవడం కలకలానికి దారి తీసింది. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గానూ ఇద్దరు కీలక అధికారులను ఉన్నతాధికారులు తక్షణమే సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

ఉదయం 9 గంటలైనా దొరకని తాళాలు.. జాప్యంతో ఆగ్రహం!


ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నేడు ఉదయం 8:00 గంటలకే ఓట్ల లెక్కింపు ప్రారంభం కావాల్సి ఉంది. ఇందుకోసం బ్యాలెట్ బాక్సులను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను తెరిచేందుకు అధికారులు సిద్ధమ య్యారు. అయితే, ఎంత వెతికినా స్ట్రాంగ్ రూమ్ తాళాలు లభించకపోవడంతో కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత, గందరగోళం నెలకొంది. ఉదయం 9 గంటలు దాటినా తాళాల జాడ దొరకకపోవడంతో కౌంటింగ్ ప్రక్రియకు తీవ్ర జాప్యం జరిగింది. ఈ తీవ్రమైన నిర్లక్ష్యంపైజిల్లా ఎన్నికలఅధికారులు, ఉన్నతాధికా రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రంగంలోకి అబ్జర్వర్.. ఇద్దరు అధికారులపై వేటు!

తాళాల గల్లంతు ఘటనపై జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ చిన్న రామప్పడు తక్షణమే స్పందించి విచారణకు ఆదేశించారు. కౌంటింగ్ నిర్వహణ బాధ్యతల్లో ఉండి, విధుల్లో తీవ్ర అజాగ్రత్త వహించినందుకు గానూ ఈ క్రింది ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన అధికారికంగా మీడియాకు వెల్లడించారు. నారాయణ రావు (టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్) ఈశ్వరరావు (మున్సిపల్ మేనేజర్) ఎన్నికల లాంటి అత్యంత బాధ్యతా యుతమైన విధుల్లో ఇలాంటి ఉదాసీనతను ఎంతమాత్రం సహించేది లేదని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఈసందర్భంగా ఉన్నతాధికారులు హెచ్చరించారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ప్రారంభమైన లెక్కింపు

తాళాల గల్లంతు వ్యవహారంపై రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో ఉత్కంఠ నెలకొంది. అనంతరం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారుల సమక్షంలో ప్రత్యామ్నాయ నిబంధనల ప్రకారం స్ట్రాంగ్‌రూమ్‌లను తెరిచి, ఆలస్యంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. ఈ ఘటనతో కౌంటింగ్ కేంద్రం వద్ద అదనపు పోలీస్‌బందోబస్తును మోహరించారు.



రక్తదాన శిబిరంలో 38 మంది రక్తదానం



ఉదయం ప్రతినిధి – చీపురుపల్లి

చీపురుపల్లి రెడ్ క్రాస్ డివిజన్ ఇంచార్జ్ బి వి గోవిందరాజులు ఆధ్వర్యంలో చీపురుపల్లి బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో అత్యవసర రక్తదాన శిబిరం మంగళవారం నిర్వహించారు. గరివిడి అవంతి ఇంజనీరింగ్ కళాశాల, చీపురుపల్లి సత్య రామ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, ఇతర కళాశాలలకు చెందిన 38 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం రెడ్ క్రాస్ వైర్మన్ కంది వెంకటరమణ, డాక్టర్ పల్ల వెంకయ్య, వెటర్నరీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎమ్ రవికుమార్, అధ్యాపకులు, అప్పలనాయుడు, ముకుంద, రెడ్ క్రాస్ సభ్యులు డి ఆర్ ప్రసాద్ రావు, పి ఆర్ ఓ దుర్గాప్రసాద్, ఎం ఎల్ టి లు బంగారాజు, కొండల రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌గా పోటీకీ సై..సై.. పంచాయతీ అభివృద్ధికి జైజై

టిడిపి సీనియర్ నేత గొట్టాపు వెంకటరమణ

ఉదయం ప్రతినిధి – పార్వతీపురం

రానున్న పంచాయతీ ఎన్నికల్లో పార్వతిపురం మండలం నర్సిపురం పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచిగా పోటీకి సై.సై అంటున్న టిడిపి యూనిట్ ఇంచార్జ్ గొట్టాపు వెంకటరమణ గెలిచిన, వెంటనే గ్రామపంచాయతీ అభివృద్ధికి చేసి ప్రజల చేత జై.జై అనిపించుకోవడమే నా బాధ్యతని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పంచాయితీ పూర్తిగా సర్వనాశనం చేశారని అభివృద్ధి లేక ఆరోపించారు. తమ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల వచ్చిన నుండి గ్రామాల్లో పలు సిసి రోడ్లు, డ్రైనేజీలు, పరిశుభ్రత పంచాయతీ పరిధిలో త్రాగునీరుకి సంబంధించిన కొళాయిలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అందుకు గౌరవ శాసనసభ్యులు విజయచంద్రం ముఖ్య కారణమని తెలిపారు. ఎమ్మెల్యే విజయచంద్ర సొంత ఊరు నర్సిపురం కావడం నర్సిపురం పంచాయతీ ఎంతో పుణ్యం చేస్తుందని ఆరోపించారు



రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పార్వతిపురం నియోజవర్గంతో పాటు నర్సిపురం పంచాయతీలో గ్రామాలు అభివృద్ధికి పరుగులు పెడుతుందని తెలిపారు. నిరంతరం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం శ్రమించిన వ్యక్తి ఎమ్మెల్యే విజయ్ చంద్రని కొనియాడారు. ఆయన స్ఫూర్తి తోనే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉంటున్నానని తెలిపారు.గత 20 సంవత్సరాలు నుండి కొంతమంది వ్యక్తులు టిడిపిని విడిచి పెట్టేసి వెళ్ళిపోయిన పార్టీ కోసం నిరంతరం తాను రాజకీయం చేస్తూ ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ కోసం పోరాటం చేసే వ్యక్తిని అన్నారు. గతంలో ప్రభుత్వం లేకపోయినా ప్రజల కోసం ప్రజల సంక్షేమ కోసం పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించానని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పెన్షన్ ఇల్లు సీఎం సహా నిధి చెక్కులను ఎప్పటికప్పుడు గ్రామ ప్రజల కోసం ఎమ్మెల్యే దృష్టిలో పెడుతూ ప్రజలకు సంక్షేమ అందించడమే తాను పోరాటం చేస్తున్నానని తెలిపారు.గౌరవ శాసనసభ్యులు విజయచంద్ర ఆదేశాల మేరకే సర్పంచ్ము పోటీ చేస్తూ ఆయన సూచనలు, సలహాలను పాటించడమే నా బాధ్యత అని టిడిపి సీనియర్ నేత గొట్టపు వెంకటరమణ తెలిపారు.



సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ఉదయం ప్రతినిధి – పార్వతీపురం

పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేపట్టారు.ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి వైద్యాధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వస్తున్న వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రోగులకు ఎటువంటి వైద్య సేవలు అంతరాయం కాకుండా నిరంతరం వైద్య సేవలు అందించాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు చైతన్యం కలిగేలా ఉచిత వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం వైద్య అధికారులతో మాట్లాడి ఆరోగ్య వివరాలు సేకరించారు. ఆరోగ్య కేంద్రం నిరంతరం పరిశుభ్రతతో ఆహ్లాదంగా ఆరోగ్య కేంద్రం ఉండాలని తెలిపారు. గర్భిణీలు నిరంతరం వైద్య సేవలు అందించే విధంగా ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి, డాక్టర్ పావని, యుడిసి. మురళి, వైద్య సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

Owner,Editor, Publisher : SIVA SANKARA VENKATA PRASADA RAO PALLA, Published from H.NO: 1-19-17, BC COLONY, AGRAHARAM, VIZIANAGARAM, ANDHRA PRADESH - 535004. Printed at NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA , KURNOOL, ANDHRA PRADESH - 518380.
Editor : SIVA SANKARA VENKATA PRASADA RAO PALLA. Registration Number : APTEL/26/A5462